రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీదే విజయం


చందానగర్ బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కాలనీల అసోసియేషన్ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ


వేమన వీకర్ సెక్షన్ కాలనీలో కార్పొరేటర్ మంజులకు హారతి ఇస్తున్న మహిళ


గౌలిదొడ్డిలోని జర్నలిస్టుకాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా, బీఆర్‌ఎస్ నాయకులు


ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, గాంధీ సతీమణి శ్యామలాదేవి తదితరులు

ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ


ఆత్మీయ సమావేశానికి హాజరైన వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు

హఫీజ్‌పేట్ : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీదే విజయమని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చందానగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డితో కలిసి పలు కాలనీల అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆత్మీయ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

భాగ్యనగర్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, అరెకపూడి గాంధీ సతీమణి శ్యామలాదేవితో ప్రచారంలో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ, ఆల్విన్ కాలనీ ఫేజ్ 2లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. బీఆర్‌యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నానక్‌రాంగూడలో..

రాయదుర్గం: అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడలోని గోల్ఫ్ వ్యూ గేటెడ్ కమ్యూనిటీవాసులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్, రోడ్ల విస్తరణ, నాలాల విస్తరణ, మోడల్ రోడ్డు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జీలు, లింకురోడ్లు చేశామన్నారు.అభివృద్ధి చేసే వారికే అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కలుగు తుందన్నారు. అందుకే అందరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయనను, సాయిబాబాను స్థానికులు ఘనంగా సత్కరించారు.

జర్నలిస్టుకాలనీ ప్రచారం..

గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలోని జర్నలిస్టు కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ ప్రచారం చేశారు. మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నాయకత్వంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బీఆర్‌ఎస్ కరపత్రాలు, చేసిన అభివృద్ధి, పార్టీ మ్యానిఫెస్టో పత్రాలను అందించారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖాయాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజునాయక్, దారుగుపల్లినరేష్, రమేష్‌గౌడ్, అనీల్‌సింగ్,మల్లేష్, జంగయ్య యాదవ్,వినోద్ పాల్గొన్నారు

చందానగర్ డివిజన్ పరిధిలో..

హఫీజ్‌పేట్ : చందానగర్ డివిజన్ పరిధిలో బీఆర్‌ఎస్‌కు మహిళలు, కాలనీవాసులు బ్రహ్మరథం పడుతున్నారని కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వేమన వీకర్ సెక్షన్ కాలనీలో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, యూత్ కాలనీలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు డివిజన్ అధ్యక్షులు గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని యువత మొత్తం బీఆర్‌ఎస్ పార్టీ వైపే ఉందన్నారు.

క్షత్రియ సంఘం ఆత్మీయ సమావేశం

హఫీజ్‌పేట్ : రానున్న ఎన్నికలలో శేరిలింగంపల్లి సరోళ్ళ, సోమ వంశ క్షత్రియ సంఘం సభ్యులు బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీకి మద్దతు తెలిపారు. శుక్రవారం చందానగర్‌లో నిర్వహించిన క్షత్రియ సంఘం ఆత్మీయ సమావేశానికి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గాంధీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సంఘం అధ్యక్షులు తులసీదాస్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సాయికిషోర్ పాల్గొన్నారు.

వేల కోట్లతో అభివృద్ధి చేశాం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్, కూకట్‌పల్లి డివిజన్‌లోని బాలకృష్ణ నగర్, రామరావునగర్, పాపారాయుడునగర్ కాలనీవాసులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి గాంధీ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశామన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్ ప్రాంగణంలో ఆదివారం 'సండే ఈవినింగ్ టాక్' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 'ది సైన్స్ ఆఫ్ స్లీప్' అనే అంశంపై ప్రముఖ లైఫ్ కోచ్, మెడిటేషన్ గైడ్ బి.కె. డాక్టర్ స్వామినాథన్ ఉపన్యాసం ఇస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040-23001234లో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

28న 'సంకల్ప్ దివాస్-2023

గచ్చిబౌలి: మాదాపూర్‌లోని శిల్పారామంలోని సాంప్రదాయవేదికపై ఈ నెల 28వ తేదీన 'సంకల్ప్‌దివాస్-2023' నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలలో ఒకటైన సుచిర్ ఇండియా సీఎస్ఆర్ విభాగమైన సుచిత ఇండియా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సంకల్ప్ కిరణ్ పురస్కార్ అవార్డు, మానవతావాది లయన్ డాక్టర్ వై కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పద్మవిభూషణ్ మేరీకోమ్‌కు అవార్డు అందించి సత్కరిస్తామని సుచిర్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై కిరణ్ తెలిపారు.

శిల్పారామంలో సిద్దేంద్రయోగి ఆరాధనోత్సవాలు



మాదాపూర్: శిల్పారామంలో సిద్దేంద్రయోగి ఆరాధనోత్సవాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. భరతవేద ఆర్ట్స్ అసోసియేషన్ గురువు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ శిష్యులతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత అచార్యులు డాక్టర్ భాగవతుల సేతురాం పాల్గొన్నారు. కళాకారులు నటేశకౌతం, జావళి, మూషికవాహన, రామాయణశబ్దం, అన్నమాచార్య కీర్తనలు, రామదాసు కీర్తనలు తదితర అంశాలను ప్రదర్శించి సందర్శకులను అలరించారు. కళాకారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

వంద రోజుల్లో పార్టీ పథకాలను అమలు చేస్తాం...

కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్


చందానగర్ పాపిరెడ్డి కాలనీలో వర్షంలోనే ప్రచారం చేస్తున్న అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్


కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

ఆల్విన్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఆ పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన వివేకానందనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం సీనియర్ నాయకుడు ముక్కా రూపానందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం సుమిత్రానగర్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో పూజలో పాల్గొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమా వ్యక్తం చేశారు.

ఒక ఛాన్స్ ఇవ్వండి

హఫీజ్‌పేట్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. శుక్రవారం చందానగర్ పాపిరెడ్డి కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ వర్షంలోనే ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కసారి ఛాన్స్ ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలంతా తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని అన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

మియాపూర్ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్‌లోని సుభాష్‌చంద్రబోస్ నగర్, మయూరినగర్, మియాపూర్ విలేజ్, నడిగడ్డతండాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో బైక్ ర్యాలీ, ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులందరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలో అందరూ స్వచ్ఛందంగా మద్దదు తెలుపుతున్నారన్నారు. హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు . కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చందానగర్‌లో ప్రచారం

హఫీజ్‌పేట్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జెరిపాటి జైపాల్, నాయకులు రఘునందన్‌రెడ్డితో కలిసి చందానగర్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి గెలుపును కానుకగా ఇవ్వాలన్నారు.










రోడ్డు షోలో కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, కొండా విశ్వేశ్వరరెడ్డి తదితరులు

కేంద్ర మంత్రి అమిత్ షా ప్రచారం





భాగ్యనగర్‌కాలనీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి అమిత్ షా శుక్రవారం బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేటలో రోడ్ షో నిర్వహించారు. కళాకారులు, డప్పు వాయిద్యాలతో, బోనాలతో అమిత్‌షాకు ఘన స్వాగతం పలికారు.

బీజేపీలో చేరికలు


రాములుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నుంచి పలువురు శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రాములుకు శేరిలింగంపల్లి నియోజవర్గం బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నరేన్ గార్డెన్‌లో బీజేపీ, జనసేన బూత్ కమిటీల సమావేశం

మియాపూర్ : మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో బీజేపీ, జనసేన పార్టీల బూత్ కమిటీల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ నాయకుడు ప్రకాష్ జవదేకర్, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. బీజేపీ శేరిలింగంపల్లి అభ్యర్థి రవికుమార్‌యాదవ్, బీజేపీ బలపరిచిన జనసేన కూకట్‌పల్లి అభ్యర్థి ప్రేమకుమార్‌ల గెలుపునకు కృషి చేయాలన్నారు.


సమావేశంలో ప్రకాష్ జవదేకర్, పవన్‌కళ్యాణ్, అభ్యర్థి రవికుమార్

బీఆర్‌ఎస్‌లో చేరేవారికి సముచిత స్థానం

- నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి
- సంక్షేమ పథకాలు చూసి ఓటెయ్యండి
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి


పటాన్‌చెరు: కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్ సోదరుడిని బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మహిపాల్‌రెడ్డి


పటాన్‌చెరు: ఖాజీపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: బీఆర్‌ఎస్‌లో చేరే ప్రతిఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామని ఆ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మాజీ సర్పంచ్ దర్శన్‌గౌడ్ పెద్ద కుమారుడు, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్‌గౌడ్ సోదరుడు కాటా రాజేష్‌గౌడ్ బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై రాజేష్‌గౌడ్ బీఆర్‌ఎస్‌లో చేరారని, భవిష్యత్తులో వారికి సమచితస్థానం కల్పిస్తా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, అమీన్‌పూర్ మున్సి పల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

మండల పరిధిలోని ఖాజీపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాబేర్, అల్తాఫ్, మహేష్, రఫీక్, అసీఫ్, రఘు, కుమార్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆ పార్టీ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ విజయానికి కష్టపడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు వెంకటేష్‌గౌడ్ హాజరయ్యారు.

మహిపాల్‌రెడ్డిని గెలిపిద్దాం

పటాన్‌చెరు టౌన్: అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే మరోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి అవకాశం కల్పించాలని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ప్రచారం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. రామచంద్రాపురం డివిజన్‌లో కార్పొరేటర్ పుష్పనగేష్, భారతినగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని వివరించారు. మహిపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని పిలుపునిచ్చారు.


పటాన్‌చెరు టౌన్: కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత శ్రీకాంత్‌గౌడ్, నాయకులు

బొల్లారం మున్సిపల్ పరిధిలో..

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రయ్య నాయకులు వరప్రసాద్‌రెడ్డి ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు